ప్రజాశక్తి
శనివారం 1 మార్చి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

సంతృప్తికరంగా బడ్జెట్

మంత్రి బాల వీరాంజనేయస్వామి



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతప్తికరంగా ఉంది. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల కనుగుణంగా బడ్జెట్ రూపొందించాం. బడ్జెట్‌లో ఎస్‌సి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకి వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి. జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఒప్పుకున్నందుకు సంతోషం.! వైసీపీ ఎమ్మెల్యేలకు చేతనైతే ముందు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి. వైసీపీ ఎమ్మెల్యేలు ఇకనైనా నాటకాలు మాని నిజాలు మాట్లాడాలి.

నిధులపై తీవ్ర నిరాశ..

- 'వెలిగొండ'కు రూ.359.50 కోట్లు
- నిర్వాసితుల ప్యాకేజీ ప్రస్తావనే శూన్యం
- గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.15.50 కోట్లు..
- జిల్లాలో మొత్తం సాగునీటి రంగానికే రూ.507.16 కోట్లు



బడ్జెట్‌పై ప్రసంగిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి కేశవ్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అందరి ఆశలూ అడియాశలయ్యాయి. రాష్ట్ర బడ్జెట్ నిరాశ పరిచింది. బడ్జెట్ ప్రసంగం ముగిశాక కూడా జిల్లాలో వివిధ రంగాలకు కేటాయింపులు జిల్లా ఎమ్మెల్యేలకు తెలియలేదు. ప్రసంగంలో రంగాల వారీగా పద్దులున్నాయి. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు నేతలకు కూడా సాయంత్రం వరకూ స్పష్టత లేదు. అంతా గోప్యంగానే ఉంచారు. జిల్లాలో అన్ని రంగాలకూ మొండిచేయి చూపారు. కూటమిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. కీలకమైన వెలిగొండ ప్రాజెక్టుకు రూ.359.50 కోట్లే కేటాయించారు. గత బడ్జెట్‌లోనే రూ.394 కోట్లు కేటాయించారు. ఈ సారి ఇంకా కోత పెట్టారు. కారణం ఏమిటన్నదీ తెలియడం లేదు. 2026లో దీన్ని పూర్తి చేయాలనే ఉద్దేశంలో ప్రభుత్వం ఉందా? లేదా? అనేది ఈ నిధులు కేటాయింపులతోనే స్పష్టమవుతోంది. కాలువలు, పంపిణీ కాలువలకు రూ.103.10 కోట్లు, సొరంగాలకు లైనింగు, మట్టి పనులు, కాకర్ల డ్యాం వద్ద పనులకు రూ.139.51 కోట్లు కేటాయించారు. నిర్వాసితులకు పునరావాస చర్యల కోసం రూ.116.89 కోట్లు కేటాయించారు. వారికి ప్యాకేజీల ప్రస్తావనే లేదు. ప్యాకేజీల కోసం రూ.వెయ్యి కోట్ల వరకూ ▶ 2లో

వెలిగొండ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం

వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులలో వెలిగొండ ప్రాజెక్ట్‌కు తీవ్ర అన్యాయం జరిగింది. గత బడ్జెట్‌లో రూ.399 కోట్లు కేటాయింపులు చేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.359 కోట్లు కేటాయించింది నిర్వాసితులను తరలించడానికి రూ.800 కోట్లు ఖర్చవుతుంది. ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.2 వేల కోట్లు అవసరం. పశ్చిమ ప్రాంతంలోని దొన కొండ పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు చేస్తామని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం ఊసే లేకుండా చేశారు.

నిధుల కేటాయింపుల్లో తీవ్ర నిర్లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు



రాష్ట్ర బడ్జెట్‌లో వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివద్ధికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారు. జిల్లాలో అత్యంత ప్రాధాన్యతకలిగిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయడానికి రూ.4 వేల కోట్లు అవసరమవుతాయని ప్రాజెక్ట్‌ను సందర్శించిన నీటిపారుదల శాఖ మంత్రి ప్రకటించారు. బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి 2027 నాటికి ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. నేడు బడ్జెట్లో నిధులు నామమాత్రంగా కేటాయించారు. అరకొర కేటాయింపులతో ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో అని జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బడ్జెట్‌లో సవరణలు చేసి వెలిగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లాలోని గుండ్లకమ్మ, సంగమేశ్వరం, పాలేటిపల్లి వంటి ప్రాజెక్టుల పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. జిల్లా వెనుకబాటు నుండి బయటపడేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.

సర్వం సిద్ధం

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- పరీక్ష రాయనున్న 42,439 మంది విద్యార్థులు

8లో

పింఛన్ల పంపిణీ

7 గంటల నుంచే..

- వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు
- ఎంఎస్ఎం సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలి

8లో



కలెక్టర్ వెంకటమురళి

హెల్మెట్ లేకుంటే రూ.వెయ్యి

- ఆదాయం కోసం సామాన్యులపై అధిక పెనాల్టీలు..
- సిద్ధమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- నేటి నుంచి కొత్త వాహన చట్టం అమలు



ప్రజాశక్తి-ఒంగోలు సిటీ, ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన మోటారు వాహనాల చట్టం శనివారం నుంచి అమలులోకి రానుంది. ఇప్పటివరకు వాహనదారులు నియమనిబంధనలు ఉల్లంఘించినందుకు ఉన్న పెనాల్టీలను ఈ చట్ట సవరణలో భారీగా పెంచేశారు. బైక్ నడిపే వ్యక్తి హెల్మెట్ పెట్టుకోకుంటే రూ.వెయ్యి, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకోకపోతే మరో రూ.వెయ్యి జరిమానా విధించే పోలీసు అధికారులు సిద్ధమయ్యారు. ప్రభుత్వాలు ఆదాయం కోసం సామాన్యులపై 'పెనాల్టీల' కొరడాను ఝుళిపించేందుకు సిద్ధమవటంతో సామాన్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

'ప్రమాదాలు నిలువరించేందుకు' పేరుతో తెచ్చిన ఈ చట్టం ప్రజలను అపహాస్యం చేస్తోంది. పెరిగిన వాహనాల రద్దీ కనుగుణంగా మూడు నాలుగు దశాబ్దాల క్రితం రూపొందిన రహదారులను అభివద్ధి పరచకుండా, ఆక్రమణలను తొలగించకుండా, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకుండా ప్రమాదాలు పెరిగాయనే సాకుతో పెనాల్టీలు మోపేందుకు ఈ చట్టం రూపొందించడం గమనార్హం.

భారీగా పెనాల్టీలు

ఇప్పటివరకు ద్విచక్రవాహనదారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పెనాల్టీ రూ.135 విధిస్తున్నారు. కొత్త చట్టం ప్రకారం ఈ పెనాల్టీ రూ.వెయ్యికి పెంచారు. దీనికి తోడు వెనుక కూర్చున్న వ్యక్తి హెల్మెట్ ధరించకపోయినా మరో రూ.వెయ్యి జరిమానా విధిస్తారు. ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేకుంటే రూ.2 వేలు పెనాల్టీ కట్టాలి. రెండోసారి దొరికితే మరో రూ.4000 పెనాల్టీ విధిస్తారు. డ్రైవింగ్ ▶ 2లో



మాట్లాడుతున్న సిఐ పాండురంగారావు

నేటి నుంచి 'కొత్త' పెనాల్టీలు

ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కొత్త మోటార్ వాహన చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీలు తప్పవని ట్రాఫిక్ సిఐ పాండురంగారావు తెలిపారు. శనివారం నుంచి ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి పెనాల్టీలు విధిస్తామని చెప్పారు. ఒంగోలులోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి దామోదర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాండురంగారావు మాట్లాడారు. ▶ 2లో

హెల్మెట్ లేకుంటే రూ.వెయ్యి

(మొదటిపేజీ తరువాయి)

లైసెన్సు లేకుండా బండి నడిపితే రూ.5000 కట్టాల్సిందే..

పొల్యూషన్ లేకపోతే రూ.1500 పెనాల్టీ...

బైక్ పొల్యూషన్‌కు ఆరు నెలలకు రూ.60 చెల్లిస్తే పొల్యూషన్ సర్టిఫికెట్ ఇస్తారు. ఆరు నెలల తర్వాత పొల్యూషన్ సర్టిఫికెట్ మరలా తీసుకోవాలి. ఈ పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే రూ.1500 పెనాల్టీ కట్టాలి. యువత హై స్పీడ్ వాహనాలతో, ఆధునిక సైలెన్సర్లతో బండి డ్రైవ్ చేస్తే రూ.5000 నుంచి రూ.10 వేలు పెనాల్టీ చెల్లించవలసి ఉంటుంది. మోటార్ సైకిల్‌పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ.వెయ్యి పెనాల్టీ విధించనున్నారు.

పావులూరులో నేత్రదానం

ప్రజాశక్తి- ఇంకొల్లు

మండల పరిధిలోని పావులూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు మృతుడి నేత్రాలను దానం చేశారు. గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర్ నేత్రాలయ వైద్యులు వెంకటేశ్వరరెడ్డి కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు వెంకాయమ్మ, శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, బద్దిరెడ్డి, రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే



బాపట్లలో నివాళులర్పిస్తున్న టైలర్లు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణ ప్రగతి టైలర్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ డే సృష్టికర్త కోట మల్లికార్జున స్వామి కుట్టు మిషన్ రూపకర్త ఇలియాస్ హువే చిత్రపటానిలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కె.అల్లా బక్షు, జిల్లా గౌరవాధ్యక్షుడు అల పర్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సుందర్‌రావు, కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మోదుగుల భాస్కరరావు, టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అస్మత్ వలి, మౌలాసాహెబ్, పొన్నాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : టైలర్స్ అసోసియేషన్ మరియు శ్రీమాతా సేవా మహిళా సంఘం ఆధ్వర్యంలో టైలర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ జెండాను అసోసియేషన్ సభ్యులు ఎగరవేశారు. అనంతరం స్థూపం సెంటర్ నుంచి శ్రీమాతా మహిళా సేవా సంఘం వరకూ ర్యాలీ నిర్వహించారు.

నిజాంపట్నం : టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ సష్టికర్త ఇలియాస్ హువే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ బొమ్మిడి గాంధీ, సెక్రటరీ చింత నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్సారీ, వైస్ సెక్రటరీ బొమ్మిడి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మిడి సుబ్బారావు, రేపల్లె నియోజకవర్గ టైలర్స్ ఇన్చార్జి సిహెచ్ సుబ్రహ్మణ్యం, టైలర్స్ చిప్పల జగన్ మోహన్ రావు, ఫారూక్ జానీ, కరిముల్లా, ఖాదర్ బాషా, మహిళా టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు : టైలర్స్‌డే దినోత్సవఘనంగా నిర్వహించారు. మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పఠాన్ ఖాదరవల్లి, మహిళా అధ్యక్షురాలు బాల నాగేశ్వరి ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పితామహుడు ఇలియాస్ హువే వే, టైలర్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎం స్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు హుస్సేన్, షేక్ బాషా,ఖాజావలి , కాసింబుడే, కాలేషా వలి,గడ్డం మస్తాన్ వలి పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, బాపట్ల.

OS. No: 172/2019.

మధ్యన :
Nagavarapu Sujatha.... Plaintiff.
VS
Kommuri Venkata Ramana...Respondents

To,
Kommuri venkata Ramana.S/o
krishna murthy
R/o munnam Vari Palem,Ward No. 23,
Bapatla municipality,
Bapatla (m) and (D).

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయి వున్నారు.వాది అయిన నాగ వరపు సుజాత మీ పై ప్రామిసరీ నోటు తాలూకు బకాయి వసూలు నిమిత్తం మీపై పైన తెలిపిన దావా వేసియున్నారు. సదురు దావాలో ప్రతివాదిఅయిన మీరు నోటీసు తీసుకోకుండా కాలయాపనచేయచున్నారు. కావున సదురు దావాలో శ్రీ కోర్టు వారు ప్రతి వాదికి నోటీసు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఉత్తర్వులు ప్రకారం మీరు ది : 21-3-2025 తేదీన ఉదయం 10-30 గంటలకు శ్రీకోర్టు వారియెదుట మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని వాజరై, మీ యొక్క అక్షేపణలు తెలుపు కోవలెను. లేనిచో విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది:21-3-2025.

ఇట్లు
కళ్ళం హరినాథ రెడ్డి,
వాది తరుపు న్యాయవాది,
వివేకానందకాలని, బాపట్ల.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - రేపల్లె

మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా మండల పరిధిలోని అరవపల్లి గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.10,32,647 వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీలు, దర్శనం టిక్కెట్లు కేశఖండన,అభిషేకం, ప్రసాదం, నెయ్యి, తలనీలాలు, కొబ్బరి చిప్పల అమ్మకం ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.27,00,0 46 రూపాయలు ఆదాయం పెరిగినటుల ఆయన తెలిపారు. తిరునాళ్ల ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించిన పోలీస్ ,రెవెన్యూ,పంచాయతీరాజ్, అగ్నిమాపక, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, ఇఒ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కార్యదర్శులతో సమావేశం

ప్రజాశక్తి- పంగులూరు

పింఛనుదారులకు సకాలంలో పింఛన్లు అందజేయాలని ఎంపిడిఒ స్వరూప రాణి తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ శనివారం ఉదయం ఏడు గంటలకే పింఛన్ల పంపిణీని ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డిఒ సుమంత్, గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

గోడౌన్‌లో తనిఖీ

పజాశక్తి-వేటపాలెం : లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్‌లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు

వేలం ప్రకటన

మహరాజశ్రీ పర్చూరు సివిల్ జడ్జి సినియర్ డివిజన్ వారి కోర్టులో

EP No : 20/2019
OS No : 335/2018

Between :-
మిక్కినేని అజితేష్ ..... డి.హెచ్.ఆర్ /పిటిషనర్
And
దొప్పుల పూడి అమ్మయ్య చౌదరి
... జెడిఆర్/రెస్పాండెంట్

పైన నెంబరు అమలు పిటిషనులో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ద్వారా, పై చెప్పబడిన కోర్టులో ది.18-03-2025 తేదీన ఉదయం 10.30 ని.లగాయాత్తు బహిరంగ వేలం వేయబడును అని ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయుటమైనది. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు, పాట దారులు హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును అని తెలియ జేయుటమైనది.

షెడ్యూల్ :

ప్రకాశం జిల్లా ప్రస్తుతం బాపట్ల జిల్లా పర్చూరు S.R.O పర్చూరు మండలం లోని గొల్లపూడి గ్రామ సర్వేనంబరు 92/1 మెట్ట భూమి ఏ.4-99 సెంట్లు ఈ భూమికి హద్దులు :-
తూర్పు: ముప్పులనేని శ్రీరాములు గారిభూమి హద్దు
దక్షిణం: చింతలవుండి శ్రీనివాసరావు గారి భూమి హద్దు
పడమర : K.వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు
ఉత్తరం : గుంజి కిష్టమ్మ గారిభూమి హద్దు
DHR **విలువ రూ.13,00,000/-**
అమీనా విలువ రూ.20,00,000/-
వేలం తేది: 18-03-2025
తదుపరి హియరింగ్ తేది. 25-03-2025

// కోర్టు వారి ఉత్వరువుల మేరకు //

ఇట్లు
కట్టా సాల్మాన్
DHR తరుపు అడ్వకేట్
పర్చూరు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 472/2024

బద్దీటి పెద్ద పుల్లయ్య ....వాది
వర్సస్
గుడిమె జయన్న ....ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
గుడిమె జయన్న తండ్రి దానం,
వయస్సు 61 సం.లు, రిటైర్డ్ సర్వే ఆఫ్ ఇండియా,
డోర్ నెం. 10-70, పామూరుపల్లె గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 11-03-2025న ఉదయం గం. 10:30ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 28-02-2025

ఇట్లు
శ్రీ సి.హెచ్.పోలయ్య,
వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

నిధులపై తీవ్ర నిరాశ..

(మొదటిపేజీ తరువాయి)

కావాలి. ఇప్పుడు వాటి ఊసే లేదు. మిగతా సాగునీటి ప్రాజెక్టుల పేర్లు కూడా కనిపించలేదు. నిధుల విషయంలో జిల్లాకు అన్యాయం జరిగిందని ప్రతిపక్ష పార్టీలు దుయ్యబట్టాయి. పాలకపక్ష నేతలూ కేటాయింపులపై అసంతృప్తిగానే ఉన్నారు. వాస్తవానికి వెలిగొండ ప్రాజెక్టుకు ఈ ఏడాది కనీసం రూ.2 వేల కోట్లు అవసరమని అంచనా వేశారు. వచ్చే ఏడాది మరో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేస్తారనే ఆశ ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. గత బడ్జెట్ కన్నా కోత పెట్టడం ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు నిర్వాసితుల్లోనూ తీవ్ర ఆందోళన రేగుతోంది. వారికి పైసా కూడా ఇవ్వలేదు. జరుగుతున్న పనులకు కేటాయింపులు అరకొరగా చూపారు. నిధులు రాబట్టడంలో జిల్లా నేతల వైఫల్యం స్పష్టంగా ఉంది. వెలిగొండకు భారీగానే నిధులు కేటాయిస్తారనే ఆశలో అందరూ ఉన్నారు. ఎందుకంటే చివరి దశకు వచ్చినందున పూర్తి చేసేందుకు నిధుల కేటాయింపులు ఆశాజనకంగానే ఉంటాయని భావించారు. అయితే అందరి ఆశలూ గల్లంతయ్యాయి. నిధుల కోసం సిపిఎం, సిపిఐ ఇటీవల దశలవారీ ఆందోళన కూడా చేపట్టాయి. పాలకపక్ష ఎమ్మెల్యేలపైనా ఒత్తిళ్లు పెంచారు. అన్ని వైపులా వెలిగొండ పూర్తి చేయాలనే ఆకాంక్షలు పెరిగాయి. అందుకు తగ్గట్టుగా పాలకపక్షం వ్యవహరించలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చాక ఆచరణలో కనిపించడం లేదు. గత బడ్జెట్ కన్నా ఇప్పుడు తగ్గించడంపై పాలకపక్షం అంతర్మథనంలో పడాల్సిన పరిస్థితి వచ్చింది. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.15.50 కోట్లు కేటాయించగా.. కోరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.8.65 కోట్లు కేటాయించారు. ఒంగోలు ఎయిర్‌పోర్టుకు స్థలం ఉంది. దానికి డబ్బులు చెల్లించి వాన్‌పిక్ నుంచి సేకరించాల్సి ఉంది. దీని ప్రస్తావన కూడా రాలేదు. కనిగిరి, దొనకొండ పరిశ్రమల కేంద్రాలు, ప్రకాశం యూనివర్శిటీ, రహదారులు, తాగునీటి పథకాలకు నిధుల ప్రస్తావనే లేదు.

నేటి నుంచి కొత్త పెనాల్టీలు

(మొదటిపేజీ తరువాయి)

హెల్మెట్ పెట్టుకోకపోతే రూ.1000, వెనుక కూర్చొన వ్యక్తికి కూడా హెల్మెట్ లేకపోతే మరో రూ.వెయ్యి పెనాల్టీ విధిస్తామన్నారు. ఇన్సూరెన్స్ లేకపోయినా, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోయినా కొత్త చట్టం ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. హై స్పీడ్ బైక్‌లలో ట్రిపుల్ రైడింగ్, హానికర, ఇబ్బందులు కలిగించే సైలెన్సర్లు వాడితే చర్యలు తప్పవన్నారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఉద్దేశించిన ఈ చట్టం అమలుకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీను, నజీర్‌బాషా, అస్లాం, మాల్యాద్రి పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: TENALI
I.A.No.1593/2023
and
OS No : 650/ 2023

Between:
Nagisetty Anjaneyulu
...Plaintiff(Petitioner)
And
Boppa Siva Kumari & Others
..... Defendants(Respondents)

To.
D4) Bandaru Mrudula,
D/o.Late Venkateswara Rao,
W/o.prasad,
R/o. Near Veera Mallu
Kotaiah Function Hall,Repalle,
Presently Bapatla Dt.

పై నెంబరు దావాలో 4వప్రతివాది మరియు I.A.No.1593/2023 in O.S.No. 650/2023 పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టువారి నుండి సమన్లు /నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున మీకు సమన్లు /నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-03-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్టప్రకారం తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది : **04-03-2025**

పరిశా రవీంద్ర బాబు,
కరేటి శ్రీనివాసరావు,
చిట్టా శారదా,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్
తెనాలి, గుంటూరుజిల్లా
సెల్ : **9848356442**

ఈ - ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు.

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఈ.డబ్ల్యూ, ఐ.డి.సి., బాపట్ల వారి కార్యాలయపు ఈ-ప్రొక్యుర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్ నెం.21/2024-25 మరియు నిట్ నెం.22/2024-25 అంచనా విలువ రూ.40.00 లక్షల లోపు గల రెండు పనులకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి టెండర్ షెడ్యూళ్లను తేది :04-03-2025 రా.గం.11.30 నుండి తేది:10-03-2025 మ.గం.02.30 వరకు డౌన్లోడ్ చేసుకోనవచ్చును టెండర్ల స్వీకరణకు చివర తేది: 10-03-2025 సా. గం.04.00 వరకు మరియు బిడ్లు తేది: 10-03-2025 సా.గం.04.30నుండి తెరవబడును. ఇతర వివరముల కొరకు సెల్:9908661999కు ఫోనుచేసి తెలుసుకోనవచ్చును.

సం/- **పి.భాస్కరబాబు.**
కార్యనిర్వాహక ఇంజనీరు
ఏ.పి.ఈ.డబ్ల్యూ, ఐ.డి.సి.,బాపట్ల,

ప్రభుత్వ భూములను కాపాడాలి

ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మార్కాపురం పట్టణంలోని కళాశాల రోడ్డులో సౌజన్య ఫంక్షన్ హాలులో డివిజన్ స్థాయి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనదేనన్నారు. స్థానికంగా భూ ఆక్రమణలను విఆర్‌ఓలు, సర్వేయర్లు నిరంతరం గమనించాలన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించాలన్నారు. ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం మీ కోసం, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీ సర్వే ప్రక్రియ రైతుల సమక్షంలో నిర్వహించాలన్నారు. నిబంధనల ప్రకారం ముందస్తుగా నోటీసులు జారీ చేయాలన్నారు. సర్వే అనంతరం రైతుల నుంచి రశీదు తీసుకోవాలన్నారు. రీ సర్వే పురోగతిని ప్రతిరోజు తాను సమీక్షిస్తానని చెప్పారు. ఏమైనా అవకతవకలు ఉన్నట్లు గుర్తిస్తే బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. మ్యుటేషన్ ప్రిక్రియకు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. ఆన్‌లైన్‌లో ఉన్న వ్యక్తులే ఫీల్డ్‌లోనూ ఉన్నారో లేదో సర్వేయర్లు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ఆ వివరాలు సరిపోకపోతే తక్షణమే తహశీల్దారు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అటవీ భూముల సంరక్షణపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.చిన్న ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహధీత్ వెంకట్ త్రివినాగ్, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాష, హౌసింగ్ పిడి శ్రీనివాస్ ప్రసాద్, తహశీల్దారు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిలు, సర్వేయర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బావిలో పడి యువకుడు మృతి


మృతి చెందిన సుధీర్

ప్రజాశక్తి -శింగరాయకొండ


ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. నెల్లూరు జిల్లా కావలికి చెందిన కుందుర్తి సుధీర్ (29) తన తల్లికి ఆరోగ్యం బాగాలేక శింగరాయకొండలోని డాక్టర్ శివరామిరెడ్డి హాస్పిటల్‌లో చికిత్స చేయిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బింగినపల్లి గ్రామంలోని వారి బంధువుల ఇంటి వద్దకు వచ్చి బావి వద్ద కూర్చొని ఉండగా, ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఈ విషయమై మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం ఆఫీస్ నుంచి అంటూ తహశీల్దార్‌కి ఫోన్..

అప్రమత్తంగా వ్యవహరించిన ఎమ్మార్వో

ప్రజాశక్తి-టంగుటూరు

సీఎంవో కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామంటూ టంగుటూరు తహశీల్దార్ జి.ఆంజనేయులకు శుక్రవారం మధ్యాహ్నం ఫోన్ వచ్చింది. రీసర్వే చేపడుతున్న సర్వేయర్లు, ఆర్ఐ వివరాలు తెలపసాలని తహశీల్దార్‌ను కోరారు. ఆర్‌యస్‌పి. చారి 09652837239 నంబరు నుంచి శుక్రవారం మధ్యాహ్నం ఫోన్ చేసి రీసర్వే వివరాలు తెలుసుకొనేందుకు ప్రయత్నం చేశారు. తహశీల్దార్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఆగతంకుడు ఫోన్ పెట్టేశారు. ఇదే విధంగా వారం రోజుల క్రితం కూడా ఫోన్‌కాల్ రావడంతో కలెక్టర్ పీఎస్‌కి తెలిపామన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దార్ రవి

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని శానంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి.రవి మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయా? వివాదాలు, గుడిలోకి ఎస్సీలను రానివ్వకపోవడం, మహిళలపై దాడులు చేయడం వంటి సమస్యలు ఉన్నాయా అని అడిగారు. హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులని, వారి అధికార పరిధిలో సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో తిరుమల, సచివాలయం ఏఈ దత్తు పాల్గొన్నారు.

సెల్ టవర్లలో బ్యాటరీల చోరీపై ఫిర్యాదు


దొంగతనం జరిగిన సెల్ టవర్

ప్రజాశక్తి-ఇంకొల్లు

సెల్ టవర్లలో వరుసగా జరుగుతున్న దొంగతనాల వల్ల కరెంటు లేని సమయంలో, మొబైల్ ఫోన్‌లో సిగ్నల్ లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఎస్ అండ్ ఐబీ జిల్లా సెక్యూరిటీ మేనేజర్ అంజయ్య ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని నాగండ్ల, భీమవరంతో పాటు జె.పంగులూరు మండలం బూదవాడ గ్రామాల్లోని ఎయిర్టెల్ సెల్ టవర్లలో దొంగలు పడి, లక్షల రూపాయలు విలువ చేసే ఇన్వర్టర్ బ్యాటరీలు అపహరించారు. ఈ క్రమంలో శుక్రవారం ఇంకొల్లు వచ్చిన అంజయ్య దొంగతనం జరిగిన సెల్ టవర్లను పరిశీలించారు. స్థానిక సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి చోరీకి గురైన వస్తువుల వివరాలు సేకరించారు. ఈ క్రమంలో నాగండ్ల, భీమవరం టవర్ల దొంగతనానికి సంబంధించి ఇంకొల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో అంజయ్య మాట్లాడుతూ, సెల్‌ఫోన్ టవర్ల పనితీరుపై అవగాహన అనుభవం ఉన్న వ్యక్తులే, దొంగతనాలు చేస్తున్నారన్నారు. టవర్లలో దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను సాంకేతిక ఆధారాలతో గుర్తించి పోలీసులు అరెస్ట్ చేస్తూనే ఉన్నారన్నారు. అయినా దొంగల్లో మార్పు రావడం లేదన్నారు. దొంగతనం చేశాక దొంగను పట్టుకోవడం కంటే, దొంగతనం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఒకటే పరిష్కారం అన్నారు. దొంగతనం జరగకుండా అడ్డుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని అంజయ్య విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే దొంగతనాలను అడ్డుకోగలమని అంజయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

తవనం చెంచయ్య స్ఫూర్తితో పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తాను నమ్మిన సిద్దాంతం కోసం చివరి దాకా నిలబడిన వ్యక్తి తవనం చెంచయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. మండలంలోని పేర్నమిట్ట పరిధిలొని పీర్ల మాన్యంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన తవనం చెంచయ్య 11వ వర్ధంతి సభలో మాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ చెంచయ్య వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్మించడంలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. నిజాయితీగా తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరికంటూ నిలబడ్డారని అన్నారు. పేద ముస్లింలను సమీకరించి పీర్లమాన్యం కాలని ఏర్పాటు చేయడంలోను, దానిని నిలబెట్టడంలోను ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. కేంద్రంలోని ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రజల సంపద మెత్తం కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తుందన్నారు. బిజెపి దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ముస్లిం మైనారిటీలపై దాడులు చేస్తుందన్నారు. చెంచయ్య స్ఫూర్తితో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సభకు షేక్ కాలేషా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, శాఖ కార్యదర్శి కోడూరి రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు షేక్ మీరావలి, షేక్ నూర్ మొహమ్మద్, షేక్ మస్తాన్ బి, చోటు, జాహీదున్, చోటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కొండపి

ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చీఫ్ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల ఆయన మాట్లాడారు. నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 320 మంది పరీక్షకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 277 మంది హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుందని ఒక్క నిమిషం లేట్ అయినా ఎవరిని పరీక్ష హాల్లోకి అనుమతించమని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి రూముకి సీసీ కెమెరా పర్యవేక్షణ ఉందని ఆయన తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి


మృతి చెందిన కోడూరి జేమ్స్

ప్రజాశక్తి-చీరాల

రైల్వే స్టేషన్ ఎదురు రోడ్డుపై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఒన్‌టౌన్ సిఐ తెలిపిన వివరాలు ప్రకారం.. పట్టణంలోని ప్రసాద్ థియేటర్ సమీపంలోని నవాబు పేటకు చెందిన కోడూరి జేమ్స్‌గా గుర్తించినట్లు తెలిపారు. మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యాశాలకు తరించారు. పూర్తి విషయాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా మునిసిపల్ కార్యాలయం వద్ద ఓ యువకుడు కూడా ఇదే తరహాలో కాలువపై మృతి చెందిన రోజు గడవక ముందే మరో వ్యక్తి మృతి చెందటంతో అని పట్టణంలో చర్చ జరుగుతోంది. అయితే రెండు కేసులు నమోదు చేసుకున్న ఒన్‌టౌన్ పోలీసుల విచారణలో అసలు విషయాలు తెలియాల్సి ఉంది.

బస్సును ఢీకొన్న లారీ

డ్రైవర్‌కు గాయాలు


గాయపడిన డ్రైవర్ మల్లయ్య

ప్రజాశక్తి-సంతమాగులూరు

ఆర్టీసీ బస్సును కంటైనర్ వెహికల్ ఢీకొన్న ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్‌లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మార్కాపురం నుంచి విజయవాడ వెలుతున్న ఆర్టీసీ బస్సును, చెన్నై నుంచి హైదరాబాద్ వెలుతున్న కంటైనర్ వాహనం ఢీకొంది. దీంతో బస్సు డ్రైవర్ దుగ్గింపూడి మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగినప్పుడు 35 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. కంటైనర్ వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అతివేగంగా వాహనాన్ని నడపడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితులు చెప్పారు. క్షతగాత్రుడు డ్రైవర్ మల్లయ్యను ఎక్స్‌ప్రెస్ హైవే అంబులెన్స్ వాహనంలో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో పట్టణ సిఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రూ.3 వేల జరిమానా, 4 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.


కొండ చిలువను పట్టుకుంటున్న దృశ్యం

కొండ చిలువ పట్టివేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని పాతగోళ్లవిడిపి గ్రామంలో శుక్రవారం పది అడుగుల కొండ చిలువను పట్టుకున్నట్లు యర్రగొండపాలెం రేంజ్ అటవీ శాఖ రిస్క్యూవర్ మల్లికార్జున తెలిపాడు. ఆ గ్రామంలోని శ్రీను మిర్చి పొలంలో కొండ చిలువ ఉన్నట్లు మిర్చి కోత కూలీలు గుర్తించినట్లు తెలిపారు. వారంతా భయాందోళనకు గురైనట్లు చెప్పారు. తనకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి పది అడుగుల కొండ చిలువను పట్టుకొని సంచిలో బంధించినట్లు తెలిపారు. పట్టుకున్న కొండ చిలువను నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి వేస్తామని చెప్పారు. పాములు, కొండ చిలువలు కనబడితే వాటిని చంపకుండా తనకు సమాచారం ఇవ్వాలన్నారు.

సుగుణరావుకు సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి

వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిని వ్యక్తి లైబ్రరీయన్ చుండూరి సుగుణరావు అని పలువురు వక్తలు కొనియాడారు. లైబ్రరీయన్ చుండూరి సుగుణ రావు ఉద్యోగ విరమణ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భ:గా మాజీ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య మాట్లాడుతూ అద్దంకిలో లైబ్రరీకి సొంత భవనం లేకపోవడం లోటని తెలిపారు. సాహితీ కేంద్రంగా విరాజుల్లుతున్న అద్దంకిలో లైబ్రరీకి సొంత భవనం అవసరం ఉందని దాని ఏర్పాటు కోసం సుగుణరావు ఎంతో శ్రమించినట్లు తెలిపారు. అయితే సానుకూలమైన ఫలితం రాకపోవడం విచారకరమన్నారు. దాతలు సాయంతో బిల్డింగ్ నిర్మాణం జరిగితే తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని పేరయ్య హామీ ఇచ్చారు. అనంతరం సుగుణరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యరకమంలో దివాకర్ దత్తు, అద్దంకి పట్టణ అభివద్ధి కమిటీ చైర్మన్ మనం త్రిమూర్తులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి -భట్టిప్రోలు

భట్టిప్రోలులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గొడవర్తి మల్లికార్జునరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒలు పులి లాజర్, నీలం దేవరాజ్, మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మల్లికార్జున రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నిరంతర గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ దీపాల బాల తేజశ్రీ, పాఠశాల హెచ్ఎం షేక్ హుస్సేన్, ఆత్మూరు సుబ్బారావు, పోలిశెట్టి మాధవి, విశ్రాంత ఉపాధ్యాయులు కొడాలి లక్ష్మీకాంతారావు, రామకోటయ్య, కూచిమంచి శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతికి ఏలూరి సంతాపం

ప్రజాశక్తి -పర్చూరు

మండల పరిధిలోని నాగులపాలెంకు చెందిన కెఆర్కె. ప్రసాద్ మతి పట్ల టిడిపి బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గురువారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రసాద్ మరణం ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని తెలిపారు. ప్రసాద్ లాంఇ మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరం తెలిపారు.

బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన బడ్జెట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ కేటాంపుల్లో వేతన జీవులను విస్మరించారని సిఐటియు నాయకులు విమర్శించారు. బడ్జెట్‌లో బాపట్ల జిల్లా అభివృద్ధికి మొండి చేయి చూపారని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య విమర్శించారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బడ్జెట్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి- బాపట్ల, రేపల్లె, వేమూరు

నిర్మాణాత్మకమైన బడ్జెట్

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిర్మాణాత్మకమైన అభివద్ధిని కాంక్షించే విధంగా ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టిన తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు.

అభివద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించినట్లు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ పై శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందన్నారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు.

ప్రభుత్వహామీలను విస్మరించే బడ్జెట్

సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి.మణిలాల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ భవిష్యత్తులో ప్రజలపై భారాలు,అప్పులు మోపేలా ఉందని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ తెలిపారు. రూ. 3.22లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రాభివద్ధి, ప్రజాసంక్షేమానికి తోడ్పడేదిగా లేదన్నారు. లక్షల కోట్లు అదనంగా అప్పు చేసే బడ్జెట్ లా ఉందన్నారు. రూ.80 వేల కోట్లు ద్రవ్యలోటు ఉందని, దాన్ని పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉందన్నారు. పన్నులు ద్వారా రూ.14 వేల కోట్లు,పన్నేతర ఆదాయంగా రూ.12 వేల కోట్లు పెంచి చూపడం దారుణమన్నారు. ఇది ప్రజలపై భారాలు పెంచుతుందన్నారు. ఈ బడ్జెట్ గత ప్రభుత్వం హయాంలో కన్నా ఎక్కువగా అప్పుల ఊబి,ప్రజలపై భారాలు మోపేదిలా ఉందన్నారు.

బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి

సిపిఎం బాటప్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో బాపట్ల జిల్లా మొండి చేయి చూపారని సిపిఎంజిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివద్ధికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు జరగలేదన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో వ్యవసాయ కళాశాల నిర్మాణ దశలోనే నిలిచిపోయింది దానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. రెండు తెలుగు రాష్ట్రాలకు మణిహారంగా ఉన్న సూర్యలంక పర్యాటక కేంద్రంపై అభివద్ధికి బడ్జెట్లో ఊసే లేకుండా పోవడం పాలకుల నిర్లక్ష్యానికి వేలెత్తి చూపుతుందన్నారు. ఈ బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేది ఏమి లేని తెలిపారు.

వేతన జీవులను విస్మరించిన బడ్జెట్

సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందర్



రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో వేతన జీవులను విస్మరించారని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజందర్ విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. వేతనాలు పెరుగుతాయని ఎదురుచూసే వేతన జీవుల ఆశలను రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అడియాసలు చేశారు. 2025-26 బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేస్తామన్నారే తప్ప, జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్‌లో చోటు కల్పించలేదన్నారు. ఎలాంటి జీవో ఇవ్వకుండానే మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేసిన ఘనత తమదేనని చెప్పుకోవడం చూస్తే గడ్డి చూపించి గుర్రాన్ని పరిగెత్తించడం వంటిదేనన్నారు. ఇతర వాగ్దానాల్కెన ఆశా వర్కర్ల జీతాల పెంపుపై ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు హామీ గురించి ప్రస్తావించలేదు. ప్రభుత్వరంగ సంస్థల కాంట్రాక్ట్ కార్మికులకు డ్కెరెక్ట్ పేమెంట్, ట్కెంస్కేల్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి కనీసం ప్రస్తావన, కేటాయింపులు లేవన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు సంక్షేమ పథకాల హామీ ప్రస్తావనే బడ్జెట్‌లో లేకపోవడం శోచనీయమన్నారు.

రీసర్వే సక్రమంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పర్చూరు

గ్రామాల్లోని రైతులు దగ్గరుండి తమ భూములను రీ సర్వేను చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మండలంలోని రమణాయపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వేనుకలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉండి భూముల రీసర్వే చేస్తున్న అధికారులకు సహకరించాలన్నారు. సర్వే పట్ల అనుమానాలు ఉంటే ఎప్పటికప్పుడు నివతి చేసుకోవాలన్నారు. గతంలో భూముల సర్వే టేపులు, గొలుసుల లింకులు ద్వారా చేసేవారని ఇప్పుడు మిషన్



పర్చూరులో రీసర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట మురళి



యద్దనపూడిలో రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ గ్లోరియా



మేదరమెట్లలో రీసర్వేను పరిశీలిస్తున్న జేసీ ప్రఖర్ జైన్

ఆధారంగా పొలాల భూముల కొలతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొలాలకు కొలతలు కచ్చితంగా వస్తున్నాయి వెల్లడించారు. కలెక్టర్ స్వయంగా ఒక రైతుకు సంబంధించిన పొగాకు పంట వేసిన పొలాన్ని కొలిచి రైతుకు చూపించారు. ఆ రైతు కూడా తన పొలానికి సంబంధించిన కొలత పట్ల సంతప్తి వ్యక్తం చేశాడు. భూముల రీసర్వేలో ఎక్కడా తప్పులు దొర్లకుండా రెవెన్యూ అధికారులు ,సర్వే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలనానరు. సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. భూముల రీ సర్వేను మార్చి 13 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల పర్చూరు ఆర్అండ్ బి రోడ్డులో 13వ కిలోమీటర్ల వద్ద గుంతల మయమైన రోడ్డును మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్‌డిఒ పి.గ్లోరియా, తహశీల్దారు బ్రహ్మయ్య, విఆర్‌ఒలు, సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండల పరిధిలోని పూనూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వేను ఆర్‌డిఒ పి.గ్లోరియా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో యద్దనపూడి తహశీల్దారు రవి కుమార్,డిఐ శ్రీనివాసరావు,రీ సర్వే డిటీ విష్ణు, విఆర్‌ఒలు వసంతరావు, శేషుబాబు, సత్యం,రెవెన్యూ సిబ్బంది శ్యామ్, అశోక్, కరీముల్లా, గ్రామ నాయకులు బోయపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండల పరిధిలోని దైవాల రావూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, చీరాల ఆర్‌డిఒ తూమాటి చంద్రశేఖర్ నాయుడు, కోరిశపాడు తహశీల్దారు జివి. సుబ్బారెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ సర్వే తీరును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. సర్వే సంబంధించిన నోటీసులు ఇచ్చారా లేదని అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ గ్రామంలోని దేవాలయానికి 0.25 సెంట్ల భూమి ఉన్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో 27 ఎకరాలు ఉన్నట్లుగా నమోదు అయినట్లు తెలిపారు. దీంతో అమ్మకాలు, కొనుగోలుకు రిజిస్ట్రేషన్లు నిలిచి పోయినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామ చెరువు సర్వే నెంబర్ 30 /1లో ఉందని, సర్వే నంబర్ 30లోని మొత్తం భూమిని బ్లాక్ లిస్టులో పెట్టినట్లు తెలిపారు. దీంతో సర్వే నెంబర్లను రైతులు కూడా ఇబ్బంది పడుతున్నట్లు జేసీ దృష్టికి తెచ్చారు. స్పందించిన జేసీ ఆ సమస్యలపై తగు విచారణ జరిపి తనకు నివేదిక అందజేయాలని, ఆర్‌డిఒ, తహశీల్దారు ఆదేశించారు. తాసిల్దారును ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ మహేష్ బాబు, రీ సర్వే డిటీ రవికాంత్, విఆర్‌ఒలు లక్ష్మీ నరసింహ, నారాయణ, సచివాలయ సర్వేయర్లు భాను ప్రకాష్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు అర్జీ ఇస్తున్న నాయకులు, కార్మికులు

మున్సిపల్ కార్మికులను నరకంలోకి నెట్టొద్దు..

డిఆర్‌ఒకు వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆప్కాస్‌ను రద్దు పరిచి, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి మున్సిపల్ కార్మికుల జీవితాలను నరకంలోకి నెట్టొద్దని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్.. (సిఐటియు)జిల్లా కమిటీ జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నాడు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు నేతృత్వంలో యూనియన్ నాయకులు డిఆర్‌ఒకు వినతిపత్రం అందించారు. మున్సిపల్ కార్మికులను అందర్నీ రెగ్యులర్ చేయాలని, ఆప్కాసు రద్దు ప్రక్రియను ఉపసంహరించాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని డిఆర్‌వోను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు కే సామ్రాజ్యం, టీ విజయమ్మ, జి నరసింహ, వై రవికుమార్, ఆర్ శ్రీనివాసరావు, ఎం బాబు, పి దివ్య, భారతి, యు కుమారి తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ వద్ద పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్యకర్తలు

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసులు – క్రీడా విభాగం మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. విభాగం హైదరాబాదు కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు ఎన్. శ్రీధా నాయక్ ఒంగోలు నగరంలోని పలు కళాశాలలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్లు టి. రాజేంద్ర బాబు, కే.రవి తేజ, పి.నీలిమ, కే.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

యర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం మండలాల్లో గల చెరువు భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటానని నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు పి పురార్ధనరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి నెల 27వ తేదిన ప్రజాశక్తి దినపత్రికలో 'యథేచ్ఛగా చెరువుల ఆక్రమణ' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన పురార్ధనరెడ్డి మాట్లాడుతూ చెరువుల ఆక్రమణలపై రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో సర్వే చేసి సర్వే రిపోర్టు ప్రకారం పంచాయితీ డిపార్ట్‌మెంట్ సహకారంతో చెరువులలో ఆక్రమణలపై చర్యలు తీసుకొని తొలగిస్తామని తెలిపారు. ఆక్రమణకు గురైన చెరువు భూములను కాపాడతామన్నారు.

గిరిజనులకు శిక్షణ ఇచ్చేందుకు కృషి

యర్రగొండపాలెంలోని వైటీసీ నందు గిరిజన యువతీ యువకులకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తామని ఐటిడిఏ పీవో కె వెంకట శివ ప్రసాద్ తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఫిబ్రవరి నెల 27వ తేదిన 'వైటీసీ పాలనలో మూతపడ్డ నైపుణ్య శిక్షణ' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దానికి స్పందించిన కె వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ యర్రగొండపాలెంలోని వైటీసీ నందు జూట్ సంచుల తయారీ, గృహ నిర్మాణ కరెంట్ పనులు, విస్తర్లు తయారీ, కంప్యూటర్ శిక్షణ, బ్యూటిధెరపిస్టు వంటి వివిధ కోర్సులలో గిరిజన యువతకు శిక్షణ ఇవ్వడానికి రూ.94.25 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే నైపుణ్య శిక్షణను ప్రారంభిస్తామని తెలిపారు.

వెలిగొండకు నిధుల కేటాయింపులో

కూటమి ప్రభుత్వం విఫలం

- రూ.2 వేల కోట్లు కేటాయించకపోతే ఉద్యమ బాట
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్



నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి -పామూరు

రాష్ట్ర బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం సెంటర్లో వెలిగొండకు బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం పట్ల సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కె. మాల్యాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాల్సిఉందన్నారు. వెలిగొండ ద్వారానే రైతులకు, పశ్చిమ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించగలరని తెలిపారు. కూటమి ప్రభుత్వం పశ్చిమ ప్రాంతానికి అన్యాయం చేసిందన్నారు. వెలిగొండకు రూ.359 కోట్లు మాత్రమే ప్రకటించిందని, రూ.2 వేల కోట్లు ఇవ్వకపోతే రైతులతో, వ్యవసాయ కూలీలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పశ్చిమ ప్రాంత ప్రజలపై కూటమి ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంబిస్తోందన్నారు. కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని నిలుపుకోలేక పోయారని విమర్శించారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్‌భాషా, కె మాల్యాద్రి, షేక్ మీరావలి, అలాబక్షు, వీరనారాయణ, శంకర్ పిచ్చిరెడ్డి, మాదారమ్మ, రమీజా, చల్ల వెంకటేశ్వర్లు, ఎం రామయ్య, సుభాని, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించే వారేరీ.?

- 40 ఏళ్లుగా పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

గత 40 ఏళ్లలో కనిగిరిలో అన్ని పార్టీల వారూ ప్రజాప్రతినిధులుగా పనిచేశారని, తాగునీటి సమస్యను పరిష్కరించిన నాయకుడే లేరని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి విమర్శించారు. కనిగిరి సుందరయ్య భవనంలో కామ్రేడ్ పమిడి కోటయ్య, తవనం చెంచయ్య, సురా పాపిరెడ్డి, ఏనుగుల పుల్లయ్య వర్ధంతి సభల సందర్భంగా శుక్రవారం సాయంత్రం మంచినీటి సాధన కోసం పోరాట సదస్సును సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి కోటయ్య, తవనం చెంచయ్య, సురా పాపిరెడ్డి, ఏనుగుల పుల్లయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. సదస్సునుద్దేశించి జివి.కొండారెడ్డి మాట్లాడుతూ కనిగిరి పంచాయతీ నుంచి నగర పంచాయతీ అక్కడ నుంచి మున్సిపాలిటీగా మారిందని తెలిపారు. 15 మంది సర్పంచులు, ముగ్గురు మున్సిపల్ చైర్మన్లు, అర డజను ఎమ్మెల్యేలు, అన్ని పార్టీల వారు పనిచేశారని, కానీ మంచినీటి సమస్య పరిష్కరించిన నాయకుడే లేరన్నారు. నాలుగు దఫాలుగా 40 ఏళ్లలో రూ 180 కోట్లు ఖర్చు చేసినా మంచినీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇంటింటి ముందు కొళాయిలు కాకుండా డ్రమ్ములు దర్శనమిస్తున్నాయని విమర్శించారు. కనిగిరి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో తగిన మేర నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కనిగిరి ప్రాంత మంచినీటి సమస్య పరిష్కారం అయ్యేలా ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సదస్సులో సిపిఎం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి, నాయకులు పి మహేష్, ఎస్.కె బషీర్, మహిళా సంఘం నాయకులు ఎస్ తిరుపతమ్మ, ప్రజాసంఘాల నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, వి మాలకొండారెడ్డి, రామిరెడ్డి ఎంతొర్రె రాజు, కష్ణమూర్తి, నరేంద్ర, ఆర్ ఏడుకొండలు, జి శ్రీను, శాంత కుమారి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలను నియంత్రించుకుంటే

మానవ మనగడ ప్రశ్నార్థకమే.!

జెవివి నాయకులు పుల్లారావు



జెవివి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పుల్లారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను, వాతావరణ మార్పులను అరికట్టలేకపోతే భూమిపై మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారనుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ సలహాదారులు ఏ.వి.పుల్లారావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఒంగోలులోని జె.వి.వి జిల్లా కార్యాలయం యల్.బి.జి భవన్(ప్రజాసంఘాల కార్యాలయం)లో జనవిజ్ఞానవేదిక 37వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. జయప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. తొలుత జె.వి.వి. పతాకాన్ని ఎ.వి.పుల్లారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా, బ్రిటన్, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాలు ప్రపంచ శాంతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని పుల్లారావు అన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్, ప్రకాశం బాలోత్సవం వర్కింగ్ ప్రెసిడెంట్ డి. వీరాంజనేయులు, జెవివి నాయకులు ఆర్ వెంకట్రావు, ఎస్వీ రంగారెడ్డి, జెవివి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్.టి.వెంకటేష్, జె.వి.వి నగర నాయకులు డి.చంద్రశేఖర్, ఎన్.నాగేశ్వర రావు, మెజీషియన్ రామన్, జి.హరిబాబు, యం.చంద్ర శేఖర్, కె.పద్మశ్రీ, దార్ల శ్రీను, కె.యఫ్.బాబు, వీరాస్వామి, యస్.వి.శ్రీనివాసరావు, రత్నయ్య, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెవివి నాయకులు సిహెచ్ జయ ప్రకాష్, యస్.టి.వెంకటేష్, ఎస్వీ రంగారెడ్డి, ఆర్.వెంకట్రావులు ఒంగోలు పట్టణంలోని వెనుకబడిన తరగతుల కళాశాల వసతిగృహం సందర్శించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.

2న 'దాచూరి' రెగ్యులర్ మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మాజీ శాసనమండలి సభ్యులు దాచూరి రామిరెడ్డి స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఈ నెల రెండున నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఒంగోలు, నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కల్యాణమండపం నందు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ క్యాంపు లో బిపి, షుగరు, ఫిట్స్, పక్షవాతం గల రోగులకు వైద్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరానికి హాజయ్యే పాత, కొత్త పేషెంట్లు ఒకరోజు ముందు బి.పి, షుగర్ పరీక్షలు చేయించుకొని ఆ రిపోర్టులతో పాటు, పాత రిపోర్టులు, మందుల చీటీలు కూడా తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. 4 నెలలకు సరిపడా మందులు రూ.400కే అందజేయనున్నట్లు తెలిపారు. సమాచారం కోసం సెల్ నెం.9490324140, 8985144140ను సంప్రదించాలని సూచించారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీరమ్య

'టూరిజం' జిల్లా అధికారిగా శ్రీరమ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం టూరిజం డెవలప్మెంట్ అథారిటీ జిల్లా అధికారిగా ఏ.శ్రీరమ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లాలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆమె ఇక్కడకు బదిలీపై వచ్చారు. గత మూడేళ్ళుగా డిప్యూటేషన్‌పై ఇక్కడ పనిచేస్తున్న కొప్పుల బెన్సర్ తన మాతృ సంస్థ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌కు బదిలీ అయ్యారు. బెన్సర్ నుంచి బాధ్యతలు చేపట్టిన శ్రీరమ్య శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి.. పుష్పగుచ్ఛం అందజేశారు.

బీసీ రుణాలకు మరోసారి గడువు పెంపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు మార్చి మూడు వరకు గడువు పొడిగించినట్లు ప్రకాశం జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ లబ్ధిదారులకు వెసులుబాటు కోసం ప్రభుత్వం గడువు పెంచినట్లు పేర్కొన్నారు. జిల్లాకు 85 జనరిక్ మెడికల్ షాప్ యూనిట్లు మంజూరు కాగా ఇప్పటివరకు 42 దరఖాస్తులు మాత్రమే అందినట్లు వివరించారు. మరో 43 షాపులకు మార్చి 3లోగా బిసి, ఈబిసికి చెందిన డి.ఫార్మసీ, బి.ఫార్మసీ పూర్తి చేసిన యువత ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మేదర, కుమ్మరి, శాలివాహన వత్తిదారులకు సంబంధించి వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయా వత్తిదారులు మార్చి మూడులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సెల్‌ఫోన్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని రూడ్‌సెట్ సంస్థలో ఈ నెల 3 నుంచి 30 రోజుల పాటు సెల్‌ఫోన్ రిపేర్లు, సర్వీసింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ఒంగోలు జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెంది ఉండి ఆధార్ కార్డ్, మరియు రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. శిక్షణా కాలంలో భోజనం మరియు వసతి ఉచితంగా కల్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు 9573363141 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దొనకొండ కారిడార్ ఊసే లేని బడ్జెట్: సిపిఎం



సిపిఎం నాయకులు తాండవ రంగారావు

ప్రజాశక్తి-దర్శి

శాసనసభలో రూ.3,22,369 కోట్లుతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దొనకొండ పారిశ్రామిక కేంద్రం, దర్శి జాతీయ డ్రైవింగ్ స్కూల్ అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు నిధుల ప్రస్తావన లేకపోవడం సవతి తల్లి ప్రేమ లా ఉందని సిపిఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం జరిగిన పత్రికా విలేఖర్లుతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన తరువాత 2014లో జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు అత్యంత వెనుకబడ్డ ప్రకాశం జిల్లా నిత్యం వలసలు, కరువు, కాటకాలతో ఇబ్బందులు ఉన్న జిల్లాగా ఉందని, జిల్లా అభివృద్ధికి దొనకొండని పారిశ్రామిక కేంద్రంగా ప్రకటించారని గుర్తు చేశారు. నిధులు కేటాయించి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని స్వదేశీ, విదేశీ పరిశ్రమలు స్థాపించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం ఆవుతుందని చెప్పి పదేళ్లయినా ఒక్క అడుగు ముందుకు కదలలేదని అన్నారు. 2025-26 బడ్జెట్లో అయినా నిధులు కేటాయించి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటారని ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగిలిందని తెలిపారు. దర్శిలో జాతీయ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు. ఆరేళ్ల నుంచి రాజకీయ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రవణా శాఖ మంత్రి నిధులు ఇస్తున్నామన్న ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. నియోజక వర్గంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.

పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం



అడవి పందులు ధ్వంసం చేసిన మొక్కజొన్న పంట

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని వి.బయలు గ్రామంలో అడవి పందుల దాటికి కండె దశలో ఉన్న మొక్కజొన్న పంట ధ్వంసమైంది. గ్రామంలో 50 ఎకరాలకు పైగా మొక్క జొన్న పంట రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట కంకి దశకు రావడంతో పందుల బెడద పెరిగింది. రాత్రిపూట నిద్ర లేకుండా రైతులు పొలాల వద్ద కాపలా ఉన్నప్పటికీ ఏదో ఒక సమయంలో పందులు పొలాల్లోకి వచ్చి పంటను నాశనం చేస్తున్నాయి. రెండు నెలలుగా పంట ను కంటికి రెప్పలా కాపాడుకొచ్చామని చివరి దశకు వచ్చే సమయానికి అడవి పందులు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం సారె వెంకట సుబ్బయ్య అనే రైతు పొలంలో అడవి పందులు చొరబడి పంటను పూర్తిగా నాశనం చేశాయి. రెండెకరాల పొలంలో మొక్కజొన్న సాగు చేయగా అందులో ఒక ఎకరం పూర్తిగా తొక్కి వేశాయని రైతు వాపోయారు. ఇతర రైతుల పొలాల్లో కూడా అడవి పందులు దాడిచేసి పంట నాశనం చేశాయి. చిన్నపనిపల్లి, డీజీపేట, రేగులచిలక గ్రామాల్లో కూడా అడవి పందులు బెడద ఎక్కువగా ఉండటంతో మొక్కజొన్న వేసుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అడవి పందుల నుండి పంటను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. కావున అధికారులు స్పందించి అడవిపందుల బెడద తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.27,95,012



హుండీ లెక్కింపులో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-సిఎస్.పురం

మహాశివరాత్రి సందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి హుండీ, ఇతర ఆదాయాలు కలిపి రూ.27,95,012 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. హుండీ ద్వారా రూ.1686,692, టికెట్ల అమ్మకం ద్వారా రూ.2,83,280, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.2,42,910, అన్న దానంనకు విరాళం ద్వారా రూ.2,93,717, మహా ప్రాకార నిర్మాణంకు విరాళం ద్వారా రూ.1,07,717, ఉభయ దాతలు విరాళంలు రూ.1,80,696 వచ్చినట్లు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గతేడాది కంటే ఈ ఏడాది రూ.4,02,555 అదనంగా వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్నఆదినారాయణ, ఆలయ ఇఓ గిరిరాజు నరసింహ బాబు మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను దిగ్విజ యంగా జరుపుటకు సహకరించిన శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, పోలీస్ డిపార్ట్మెం ట్‌కి, గ్రామస్తులు, ఇతర శాఖల అధికారులు, ఆలయ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వి ఉష, కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎబిసి హైస్కూల్ విద్యార్థులకు వీడ్కోలు



వీడ్కోలు సభలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-తాళ్లూరు

మనసు పెట్టి ఏకాగ్రతతో చదివి పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత భవిష్యత్ అందుకోవాలని ఎబీసీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక ఎబీసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారు. కరస్పాండెంట్ టి శ్రీనివా సరెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. చదవుపట్ల ఆసక్తిని, ఇష్టాన్ని పెంచుకుంటూ కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. డైరెక్టర్ కె కాలేషాబాబు మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించు కుని మార్కులు ఎలా సాధించాలో వివరించారు. ఎస్ఏలు చిన్నయ్య, కొండలరావు, వెంకటరావు, విక్రమ్ పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఉడుములను సన్మానిస్తున్న నాయకులు


మాజీ ఎమ్మెల్యేలకు సన్మానం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వైసిపి జిల్లా కార్యదర్శి నాగం ప్రసాద్ ఆధ్వర్యంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబును శుక్రవారం కలసి సన్మానించారు. ఇటీవల వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారని జిల్లా కార్యదర్శి నాగం ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీపీ మూరబో యిన మురళీకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, వెలుగొండ దేవస్థానం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తిరుపతిరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరు సంజీవరెడ్డి, ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, చినమన గుండం సర్పంచ్ వడ్లమూడి మురళీమోహన్, గొట్టగట్టు ఉపసర్పంచ్ గాడి కోనేటిరెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ ముప్వా రోశయ్య మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల



ముప్వా రోశయ్య (82)

మండలంలోని గనివాని పాడు మాజీ సర్పంచ్ ముప్వా రోశయ్య (82) అనారోగ్యంతో ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నా రు. సర్పంచ్‌గా ఐదేళ్లకు పైగా పని చేశారు. భౌతిక కాయాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మంచికల చిన్నకోటేశ్వరావు, టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, చిన్నారి కట్ట మాజీ సర్పంచ్ దెవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉన్నగురాయి పాలెం పశు వైద్యాధికారి మంచికల మణిశేఖర్, పొదిలి ఏపీటీఎఫ్ నాయకులు మంచికల కోటేశ్వరావు, సాధం పోలయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



విలియం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దర్జీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

దర్జీల సమస్యలను పరిష్కరించాలని దర్జీల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు మునగపాటి చెన్నారావు, కోటిరెడ్డి కోరారు. స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి ట్రస్ట్ భవనంలో టైలర్స్ డే సందర్భంగా కుట్టుమిషన్ శాస్త్రవేత్త విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీలకు ఆదరణ తగ్గిందన్నారు. గత ప్రభుత్వం దర్జీలకు ఏడాదికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించడం వల్ల కొంత భరోసా ఉండేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేసి, కంప్యూటర్ టైలరింగ్ శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమం లో దర్జీల సంఘం మండల కార్యదర్శి ఇమ్మడి శెట్టి రమణయ్య, సహాయ కార్యదర్శి డోల అంకయ్య, కోశాధికారి పోలూరి ఎలమంద, దర్జీల సంఘం మాజీ అధ్యక్షులు పి చిన్న, గౌరవ అధ్యక్షులు రాఘవయ్య, వీరయ్య, కాశీం, అంబటి శ్రీను పాల్గొన్నారు.



కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న టిడిపి నాయకులు

కలెక్టర్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఎస్‌పి ఉ దామోదర్, కలెక్టర్ తమిమ్ అన్సారియాను పలువురు టిడిపి నాయకులు శుక్రవారం కలిశారు. ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లాలో శాంతిభద్రతల పట్ల చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. కలెక్టర్ తమిమ్ అన్సారియాను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో చింతపూడు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ, గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, బొబ్బూరి రమేష్, ఉపాధ్యాయులు కిరణ్ ఉన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని అద్దంకి రోడ్‌లోని పోలేరమ్మ దేవస్థానం ఎదురుగా ఎస్ఎంఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వరికూటి నాగరాజు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎస్ఎంఎస్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ మస్తాన్‌షరీఫ్ పాల్గొంటారు.

రామారావుకు స్టేట్ అవార్డు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని చినారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తాళ్లూరి రామారావు కు 2025కు సంబంధించిన విద్యా భూషణ్ స్టేట్ అవార్డు విశాఖపట్నంకు చెందిన అబ్దుల్ కలాం మెమోరియల్ ఆర్గనైజేషన్ ఎంపిక చేసినట్లుని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 2024లో ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా తాళ్లూరు రామారావు ఎన్నికయ్యారు. ఆ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ తమివమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంస పత్రం, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు రామారావుకు అభినందన తెలిపారు.



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ దేవకృపావరం

అంగన్‌వాడీ కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

అంగన్‌వాడి కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవకృపావరం తెలిపారు. స్థానిక ఒడియ రాజులనగర్‌లోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి కార్యకర్తలకు సెక్టార్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కేంద్రాల నిర్వహణలో సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుం డా చూడాలన్నారు. ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డులు తీయించాలన్నారు. సరళ పాల్గొన్నారు.

ఘనంగా సైన్సు దినోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల
విద్యార్థులు బాల్యం నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగి ఉండాలని ఉప విద్యాశాఖాధికారి కె.సురేష్ కుమార్ తెలిపారు.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యా శాఖ,సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, ఎంఇఒలు నిరంజన్,డి.ప్రసాద రావు,గీతాయంగ్ సైంటిస్ట్ అధ్యక్షుడు వలివేటి మురళీ కష్ణ,జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, సికిందర్ మీర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

నగరం : స్థానిక శ్రీ వెలగపూడి రామకష్ణ స్మారక కళాశాలలో భౌతిక శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో సైన్సు డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిడుబ్రోలు పిబిఎన్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడబు డాక్టర్ కె. శ్రీనివాసరావు 'సమకాలీన పదార్ధ విజ్ఞానంలో నానో పదార్థాల నవీన పోకడలు' అనే అంశం గురించి మాట్లాడారు. వైద్య, పారిశ్రామిక రంగాలలో వచ్చిన విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, భౌతికశాస్త్ర శాఖాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, భౌతికశాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వరరావు, వైవివి. సారధి, ఐక్యుఎసి సమన్వయకర్త ఆర్. ప్రసన్నబాబు, ఎలక్ట్రానిక్స్ శాఖాధిపతి ఎ. శ్రీదేవి, ఆఫీసు సూపరింటెండెంట్ అమరేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాపట్లలో బహుమతులు అందజేస్తున్న డిప్యూటీ డిఇఒ

ముండ్లమూరు : విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో బోధించాలని డిఇఒ కిరణ్ కుమార్ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు.సైన్సు దినోత్సవ సందర్భంగా సైన్స్ పితామహులు సివి.రామన్, లూయీ పాశ్చర్, రూథర్ ఫోర్డ్ ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులకు సైన్స్‌పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు,. చాంద్ బాషా, జానకి రామయ్య, సాదు వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బారావు, యమలేశ్వర చారి, హరిబాబు,ఏంజలీనా గ్రేస్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో వివిధ పోటీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో భట్టిప్రోలు మండలం సూరేపల్లిలోని విపి అండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయస్థానాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కూచిబొట్ల శ్రీనివాస శర్మ తెలిపారు. విజేతలకు పాఠశాల పాలకవర్గఅధ్యక్షుడు వేపూరి చలమయ్య, వెంకటకష్ణారావు అభినందించారు.

అద్దంకి : అద్దంకి పట్టణంలోని కట్ట కిందపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎంవి. సుబ్బారావు ఆధ్వర్యంలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 60 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. . ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రవి, అభివద్ధి కమిటీ నెంబర్ మున్నంగి చిన బావుజీరావు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలనిఎంపిడిఇఒ అద్దూరి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక శ్రీ భార్గవి హై స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ కరస్పాండెంట్ పివి. సురేష్, ప్రిన్సిపల్ లక్ష్మి,సైన్స్ ఉపాధ్యాయులు వేణు, లతా,ఉపాధ్యాయులు సాహితి , కుమారి, సునీత,రిజ్వానా, దివ్య, ప్రసన్న, చక్రవర్తి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల : స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా కళాశాల లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన వివిధ విజ్ఞాన శాస్త్ర శాఖలకు చెందిన అధ్యాపకులు విద్యార్థినులచేత ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నీలాకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీకుమారిని సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

లక్ష్మీకుమారికి సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు : మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న బాచిన లక్ష్మి కుమారి శుక్రవారం ఉద్యోగ విమరణ చేశారు. ఈ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయాల్సిందేనని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన తరువాత జీవితాన్ని ప్రశాంతంగా, సామాజిక సేవలో గడపటానికి కషి చేయాలన్నారు. లక్ష్మీ కుమారి కూడా తన జీవితాన్ని ప్రశాంతంగా సామాజిక సేవలో గడుపుతుందని ఆశిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేళ్ల నాగమ్మ, వైస్ ఎంపిపి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, జడ్‌పిటిసి రాయిని ప్రమీల, ఇఒఆర్‌డి కె.సుమంత్, టిడిపి మండల అధ్యక్షుడు రావు రమేష్ బాబు, నాయకులు రాయిని వెంకటసుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు : మండల పరిధిలోని ముప్పవరం రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్న రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని పథకాలు పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించుకోవడం వల్ల రైతులు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి. శ్రీనివాసరావు, పంగులూరు ఎఒ డి. సుబ్బారెడ్డి, రైతు సేవ కేంద్రం అధికారి దిల్జా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టు విజేతలు వీరే..

ప్రజాశక్తి- వేటపాలెం
మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో పధివి ధనుష్ ప్రథమ స్థానం సాధించినట్లు పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.శేఖరరావు తెలిపారు గత డిసెంబర్‌లో ప్రపంచం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వేటపాలెం, చిన్నగంజాం, చీరాల, కారంచేడు మండలాల స్థాయిలో చిన్నగంజాం మ్యాథమెటిక్స్ కాంప్లెక్స్ స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఫలితాల అనంతరం విజేతలకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు ఈ సందర్భంగా శేఖరరావు మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లో 450 మంది విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం, పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థి పధివి ధనుష్ సాధించినట్లు తెలిపారు. ధనుష్ 50/50 మార్కులు సాధించి రూ.4 వేల నగదు, మెమోంటో, సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 50/49 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి రూ.2800 నగదు, మెమోంటో, సర్టిఫికెట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. సజ్జా దివ్యశ్రీ మండల స్థాయిలో తతీయ స్థానాన్ని సాధించి రూ.600 నగదు, మెమోంట్, సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. విజేతలకు కాంప్లెక్స్ చైర్మన్ డి రత్నకుమారి, ఎంఇఒలు అజయ్ బాబు, వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు, మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గుంటూరు శివశంకర్, కటకం నారాయణ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - కర్లపాలెం
కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొనేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ముందుకు వస్తుందని ఆర్గనైజేషన్ సభ్యుడు నందిపాటి సునీల్ శ్రీరామ్ తెలిపారు. మండల పరిధిలోని కట్టావాద గ్రామానికి చెందిన కొండమూది నాగరాజు ఆటో తోలుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సమయంలో అనారోగ్యం బారినపడ్డాడు. తనకు ఆర్థిక సహాయం చేయాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను కోరారు. అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు నాగరాజుకు శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆర్గనైనేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్న పేదలకు చేదోడుగా అండగా నిలుస్తూ వారికి కొంత ధైర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజుకు మరికొందరు దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, ఎర్రం శెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

సిడిపిఒకు సన్మానం

ప్రజాశక్తి-వేటపాలెం : అంగన్‌వాడీ ఇన్‌ఛార్జి పీడీ, వేటపాలెం సిడిపిఒ కాజా ఉమ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. సభలో ఆర్‌జెడి జయలక్ష్మి మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉమ వివిధ హోదాలలో గత 35 సంవత్సరాలుగా సేవలందించినట్లు తెలిపారు. అనంతరం కాజా ఉమా,ఆదిశంకరరావు దంపతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి సూపరింటెండెట్ శేఖర్ బాబు , నోడల్ ఆఫీసర్ సంగీతలక్ష్మి, సిడిపిఒలు మల్లేశ్వరి, ఝాన్సీ, సుచిత్ర, సుభద్ర, సూపర్ వైజర్లు ఇందిరా, సునంద పుష్పవల్లి, లీలావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఉచిత కేన్సర్ వైద్యశిబిరం

ప్రజాశక్తి - చీరాల : కేన్సర్ వ్యాధి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లక్షణాలు కనిపించినా వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలని కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దీప్తి తెలిపారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఒంగోలుకు చెందిన హెచ్‌సిజి ఎంఎన్ ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ ప్రతినెలా నాలుగవ శుక్రవారం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేన్సర్ వ్యాధికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శరత్ కుమార్ పాల్గొన్నారు

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి- అద్దంకి : గ్రామ సమైఖ్య సంఘాల అధ్యక్షులకు విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎపిఎం కోటేశ్వరరావు అధ్యక్షత మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం, మండల సమైఖ్య స్థాయిలో రాబోయే ఐదు సంవత్సరాల్లో లక్ష్యాలను నిర్దేశించుకుని అభివద్ధి ఎలా చెందాలి, ఏ మార్గాలు అనుసరిస్తే సంఘాలు బలోపేతం అవుతాయి అనే అంశాలను వివరించారు. శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు అభివద్ధి లక్ష్యాలపై వివరించినట్లు తెలిపారు. అభివద్ధి వైపు నడవాలంటే పొదుపు రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. సబ్సిడీతో కూడిన రుణాలు ఉపయోగించుకొని ఆదాయం మార్గాలను అనుసరిస్తూ ఆస్తులను సష్టించుకోవాలన్నారు. ఆదర్శ గ్రామం ఎలా ఉంటుందో పేదరికం నుంచి బయటకు రావాలంటే ఏయే మార్గాలు అనుసరించాలో తెలియజేసే చార్టును ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సిసి శ్రీనివాసరావు, విఒ అధ్యక్షులు, ఎపిఎంలు మండల సమైఖ్య అకౌంటెంట్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయమూర్తి జియ్యావుద్దీన్

సబ్‌జైలులో న్యాయమూర్తి పరిశీలన

ప్రజాశక్తి - రేపల్లె
రేపల్లె సబ్ జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, గుంటూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జియావుద్దీన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడారు. సబ్ జైల్లో ఖైదీలకు ఉకన్న సౌకర్యాలు, భోజన వసతులు, చట్టపరంగా ఉన్న హక్కుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వాటి గురించి ఖైదీలకు న్యాయమూర్తి వివరించారు. 70 సంవత్సరాలు వయసు పైబడి ఉన్న ఖైదీలు వారి గురించి వారి పేర్లు వివరాలు సబ్ జైలు అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జిజకుమార్ బాబు సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరరావు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్‌పై అసంతృప్తి

- అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట : కూటమి నేతలు
- ప్రకాశం జిల్లాకు మొండిచేయి : వామపక్షాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, ఒంగోలు సిటీ

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌పై .జిల్లా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేశారని కూటమి నేతలు పేర్కొంటున్నారు. ప్రకాశం జిల్లాకు మొండి చేయి చూపారని, వెలిగొండ ప్రాజెక్టుకు అరకొర నిధులు కేటాయించారని వామపక్ష నేతలు విమర్శించారు. ప్రకాశం జిల్లా వర ప్రదాయిని వెలిగొండ ప్రాజెక్ట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేశారని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై వివిధ రాజకీయ పార్టీ నాయకులు చెప్పిన అభిప్రాయాలు వారి మాటల్లోనే...

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసింది. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామం. బిసిల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం మరోసారి బీసీల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుంది. పాఠశాల, ఉన్నత విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, పురపాలక, జల వనరులు, గృహనిర్మాణ శాఖలకు నిధులు కేటాయించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు బడ్జెట్లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచి.. అన్ని రంగాల అభివద్దికి నిధులు కేటాయించిన సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కతజ్ఞతలు.

సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 సంవత్సరానికి రూ.3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేశారు. వ్యవసాయ రంగానికి రూ. 48,341 కోట్లతో ప్రత్యేక బడ్జెట్‌తో పాటు మిగతా రంగాలకు సముచిత స్థానం కల్పించారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అపూర్వమైన తీర్పుకనుగుణంగా బడ్జెటు రూపొందించడం ప్రశంసనీయం.

దివాళాకోరు బడ్జెట్

డిసిసి అధ్యక్షులు షేక్ సైదా



కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి తొలి బడ్జెట్ దగా కోరు ,దివాలా కోరు బడ్జెట్. పేదలు ,రైతులు, మహిళలు, నిరుద్యోగుల వ్యతిరేక బడ్జెట్. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు, ఇతర హామీలకు ఎగనామం పెట్టారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు.

దగా చేసిన ప్రభుత్వం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



కూటమి ప్రభుత్వం తొలిసారి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను ప్రకాశం జిల్లా ప్రజలను దగా చేసింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు ఘనం-కేటాంపులు సంకుచితం అన్న చందంగా ఉంది. నీటి పారుదల రంగానికి 18,019కోట్లు అంకె పెద్దదిగానే కనపడుతోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వ వ్యయం తో నిర్మిస్తున్న వెలిగొండకు 309 కోట్లు కేటాంచడం ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని మోసం చేయడమే. తక్షణ బడ్జెట్ ను పున సమీక్ష చేసి వెలిగొండ ప్రాజెక్ట్ కు నిధులు పెంచేవిధంగా జిల్లా లోని ప్రజాప్రతినిధులు కషి చేయాలి. లేకపోతే జిల్లా ప్రజల ఆగ్రహం చవిచూడాల్సి వస్తొంది.

విద్యారంగ అభివృద్ధిని మరిచిన రాష్ట్ర బడ్జెట్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన ప్రకాశం జిల్లా విద్యారంగ అభివృద్ధి ప్రస్తావన లేకపోవడం శోచనీయం. వెనుకబడిన జిల్లాగా కేంద్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాను గుర్తించినా, జిల్లాలో ఆంధ్రకేసరి యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. ఎయిడెడ్ విద్యాసంస్థలు రద్దు చేసిన కారణంగా ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేవని, డిగ్రీ కాలేజీ మంజూరు చేసిన దర్శి కి సొంత భవనం లేదు. విద్యారంగానికి బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించాలి.

సర్వం సిద్ధం

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- పరీక్ష రాయనున్న 42,439 మంది విద్యార్థులు
- 67 కేంద్రాలు ఏర్పాటు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో శనివారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. పరీక్షలను సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షల కోసం 67 కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 42,439 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. జిల్లాలోని ఐదు సమస్యాత్మక పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షకు మొత్తం 42,439 మంది విద్యార్థులు హాజరు కానుండగా అందులో 21,624 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 20815 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించారు జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలు సమస్యాత్మక కేంద్రాలు గుర్తించగా వీటిలో కంభం, పెద్దదోర్నాల, అర్ధవీడు, యర్రగొండపాలెం, గిద్దలూరులోని కళాశాలలు ఉన్నాయి. ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పరీక్షల నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్, 67 మంది డిపార్టమెంట్ అధికారులు, 1089 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షలలో మాస్ కాపీయింగ్ నిరోధించేందుకు మూడు ఫ్లైయింగ్, 3 సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాల పటిష్ట నిఘాలో ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులకు, ప్రధాన ప్రవేశ ద్వారం, ప్రశ్నాపత్రాల బండిల్స్ తెరిచే గది జవాబు పత్రాలు ప్యాక్ చేసే రూమ్‌తో సహా మొత్తం సిసి కెమెరాలు బిగించారు. పరీక్షా కేంద్రాల్లో ఏం జరుగుతుందో ప్రత్యక్షంగా చూసేందుకు వీలుగా ఒంగోలులోని ఆర్ఐఓ కార్యాలయం, విజయవాడలోని ఇంటర్ బోర్డు ప్రధాన కార్యాలయానికి సిసి కెమెరాలు అనుసంధానించారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

విద్యార్థులు పరీక్ష ప్రారంభమైన తర్వాత నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించేది లేదు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతోంది. ఉదయం 8:30 గంటలకే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. పరీక్ష తొమ్మిది గంటలకు ప్రారంభం తర్వాత ఎవరు వచ్చినా అనుమతించరు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారి, ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఇతర స్క్వాడ్ సిబ్బంది సెల్ ఫోన్లను తీసుకురావటం నిషేధించారు. విద్యార్థులు ఎవరు పరీక్షా కేంద్రానికి స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో కూడిన వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి తీసుకురావద్దని ఇంటర్ అధికారులు సూచించారు. ఆర్టీసీ సహకారంతో పరీక్షా కేంద్రాలు దూరంగా ఉన్న చోట్లకు బస్సులను నడపటానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

సామాన్యులపై భారీ పెనాల్టీ వేసే

'వాహన చట్టాన్ని' రద్దు చేయాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నూతన మోటారు వాహనాల చట్టం పేరుతో మార్చి 1 నుంచి సామాన్యులపై భారీగా పెనాల్టీలు వేసే ప్రక్రియను రద్దు చేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మోటారు వాహనాల చట్ట సవరణ ప్రజలకు భారం మోపేదిగా ఉందని ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదాలకు కారణాలను శాస్త్రీయంగా పరిశీలన చేసి తగిన విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న వాహనాల అనుగుణంగా రోడ్ల విస్తరణ లేదని, రోడ్ల స్థితిగతులను బట్టి వాహనాలు తయారుకావడం లేదన్నారు. వాహనాలు ప్రజల జీవితంలో ఒక భాగం అయ్యాయని, వాహనదారుల మీద అక్రమమైన పద్ధతిలో పెనాల్టీలు వేసి, కేసులు పెట్టడం, వాహనాలు సీజ్ చేయడం, పోలీసులు, రవాణా శాఖ ముమ్మర తనిఖీ నిర్వహించడం తక్షణమే ఆపాలని కోరారు. గతంలో రాజుల కాలంలో జుట్టు మీద పన్ను వేసినట్లు.. నేడు మోటార్ సైకిల్ ఎక్కితే ఫైన్ వేస్తామని అన్నట్లు ప్రభుత్వం తీరు ఉందన్నారు. ఈ విధానాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి కోసం

పురోగతి లక్ష్యాల సాధనకు కృషి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిఆర్ సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50,965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుందన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు. మాత మరణాల నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జిఎం రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

7 గంటల నుంచే..

- వేసవి లో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మంచి ప్రవర్తనతో పింఛనుదారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు పంపిణీ చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని, పెన్షన్దారులకు ఐవిఆర్ఎస్ సందేశం వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజకవర్గం లో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కోసం భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలని ఆదేశించారు. కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వం అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలనిసిందిగా కోరారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో సిబ్బంది అవకతవకలకు పాల్పడకూడదని ఆయన అన్నారు. పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని తెలిపారు. పింఛన్ దారుల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయం సేకరణ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో సమ్మర్ స్టోరేజీలు వాటి పరిస్థితిపై కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆరా తీశారు. మార్చి 15 లోపు అన్ని సమ్మర్ స్టోరేజ్ లను నీటితో నింపి నివేదిక ఇవ్వాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా లో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలోని 6 నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూమి అందుబాటులో లేనప్పుడు ప్రైవేటు భూములనైన సేకరించాలని ఆయన సూచించారు. సమావేశంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ , బాపట్ల ఆర్డిఒ పి.గ్లోరియా,సిపిఓ శ్రీనివాసరావు,ఎస్పీఈ ఆర్ డబ్ల్యు ఎస్ అనంతరాజు, గనుల శాఖ అధికారి రాజేష్, పిడి డిఆర్డిఏ పద్మ, పౌరసరఫరాల అధికారి విలియమ్స్, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎల్డివో విజయలక్ష్మి , జిల్లా పరిశ్రమల అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.